# ఊరూరా హనుమాన్ జయంతి వేడుకలు



భానుపురి : ప్రత్యేక అలంకరణలో స్వామివారు



పెన్‌పహాడ్ : చీదెళ్ల అంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



తుంగతుర్తిలో హోమం నిర్వహిస్తున్న పూజారులు, పాల్గొన్న భక్తులు

**భానుపురి :** హనుమాన్ జయంతి వేడుకలను సూర్యాపేట పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు. పంచామృత అభిషేకం, ఆకుపూజ, అరటి పండ్ల పూజ ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అలాగే అభయాంజనేయస్వామి ఆలయంలో అభిషేకాలు చేశారు. బొడ్రాయి బజారులోని వేదాంత భజన మందిరంలోనూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సూర్యాపేట :** కాసరబాద గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఉదయ్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో సూర్యాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త రాచర్ల కమలాకర్ దంపతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్తులు ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో భక్తులు తిరుమని యాదగిరి, భాస్కర్, సురేష్, వెంకన్న, ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : కాసరబాదలో..

**అర్వపల్లి :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. జాజిరెడ్డిగూడెంలోని భక్త బాలాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ మాలధారులు పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి ఇరుముడులతో కొండగట్టు ఆలయానికి బయలుదేరి వెళ్లారు. అలాగే అర్వపల్లి, తిమ్మాపురం తదితర గ్రామాల హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో జాజిరెడ్డిగూడెం హనుమాన్ మాలధారులు కీర్తి వెంకటేశ్వర్లు, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, మెరుగు వీరమల్లు, బింగి రమేష్, నర్సింగ పెద్దలింగయ్య, చెన్నబోయిన మురళి, నిమ్మల నాగరాజు, భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** చీదెళ్ల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు ఉదయభాస్కర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. లక్ష తమలపాకులతో అర్చన, పంచామృతాభిషేకం, సింధూర పూజలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో దేవాలయ కమిటీ చైర్మన్ పోతుగంటి మల్లికార్జున్, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, గుర్రం అమృతారెడ్డి, కీర్తి వెంకట్రావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..

**చివ్వెంల :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గుంజలూరు, ఉండ్రుగొండ, గంటవారిగూడెం, మున్యానాయక్ తండా, వాల్యతండా, మంగళితండా, హున్యా తండా గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో రైతు రవీందర్‌రావు, యల్కపల్లి భిక్షం, గోగుల ఈదయ్య, యల్కపల్లి సుధాకర్, గోగుల శ్రీనివాస్, చెరుకుపల్లి కిరణ్ కుమార్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ (ఎస్) :** మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో అన్నదానం నిర్వహించారు.

**నాగారం :** మాచిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, ఆకుపూజ, సింధూరం, సహస్రనామార్చన, తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, కాశీ సాయిరాఘవశర్మ, భక్తులు ఏసురెడ్డి, శీల కృష్ణమూర్తి, శీల లింగమల్లు, శీల రవీందర్, నాతి శ్రీనివాస్, మట్టగజం అంజయ్య, ఆకుల మల్లయ్య, నాతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



భానుపురి : వేదాంత భజన మందిరంలో..

**తుంగతుర్తి :** మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, హోమం, ఆకుపూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాటూరి రామాచార్యులు, శేషశర్మ, భక్తులు ముత్యాల వెంకన్న, ఓరుగంటి సత్యనారాయణ, కాసం మల్లయ్య, కేదారి పాల్గొన్నారు.



అర్వపల్లి : తిమ్మాపురం హనుమాన్ ఆలయంలో..



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్‌లో..



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..

## క్లుప్తంగా

### 3న కంటి వైద్యశిబిరం

**భానుపురి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సివిజన్ లేజర్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు, జర్నలిస్టులు తమ హెల్త్‌కార్డులను వెంట తీసుకొనిరావాలని సూచించారు.

### లండన్‌లో జగదీష్‌రెడ్డిని కలిసిన ఎన్‌ఆర్‌ఐ



జగదీష్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గుండగాని భరత్‌కుమార్

**నాగారం :** వ్యక్తిగత పనుల నిమిత్తం లండన్ వెళ్లిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని నాగారం మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గుండగాని అంబయ్య కుమారుడు ఎన్‌ఆర్‌ఐ గుండగాని భరత్‌కుమార్ శనివారం లండన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలువురు తెలంగాణ ఎన్‌ఆర్‌ఐలతో కలిసి పుష్పగుచ్ఛం అందించి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

**సూర్యాపేటటౌన్ :** ఎందరో అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని, ఆదివారం జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని సూర్యాపేట నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని అందించింది కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీయే అని పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.

### రమేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

**భానుపురి :** రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పటేల్ రమేష్‌రెడ్డి నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం పట్టణంలోని గోపాలపురం 36వ వార్డుకు చెందిన పూర్ణమళ్ల క్రాంతి కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులు ఫరూక్ రూ.10వేల ఆర్థికసాయాన్ని అందించారు. అలాగే పట్టణంలోని పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఊర రాంమూర్తియాదవ్, గట్టు శ్రీనివాస్, వెలుగు వెంకన్న, వల్దాసు దేవేందర్, పిల్లల రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

### గోపాలమిత్రల ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న గోపాలమిత్రలు

**అర్వపల్లి :** గోపాలమిత్రల అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుట్టినరోజు సందర్భంగా శనివారం అర్వపల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మండల గోపాలమిత్రల ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆల్దాసు లింగయ్యగౌడ్, కోశాధికారి డి.వెంకన్ననాయక్, సూరారపు అర్జున్, కుంభం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి నివాళి

**అర్వపల్లి :** తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో గ్రామశాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ పాలెల్లి సురేష్, మాజీ వైస్‌ఎంపీపీ బొడ్డు వెంకన్న, రత్నం లక్ష్మాజీ, కోటిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కాటమయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



ఆత్మకూరులోని విత్తన దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

**ఆత్మకూర్ (ఎస్) :** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిణి దివ్య, ఎస్‌ఐ సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన షాపుల డీలర్లు, యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు విత్తనాలు అమ్మిన వెంటనే బిల్లులు ఇవ్వాలన్నారు. వ్యాపారులు రోజువారీగా అమ్మిన విత్తనాల వివరాలను రికార్డుల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని భారతి ఏజెన్సీ, ఏపూరులోని మరో విత్తన దుకాణాన్ని తనిఖీ చేశారు. ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు సుధాకర్‌రెడ్డి, వినయ్, ఫూల్‌సింగ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం శివారులోని సూర్యక్షేత్రం ఆవరణలో ఉన్న కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో శనివారం సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు జరిపారు. వేడుకల్లో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దన్‌స్వామి, సుధాకర్ పీవీసీ ఎండీ మీలా మహదేవ్, గుండా యాదగిరి, గుండా ప్రభాకర్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా శేఖర్, శ్రీనివాసులు, హరినాథ్, నరేష్ పాల్గొన్నారు.

## రేషన్ దుకాణం ఎదుట లబ్ధిదారుల ఆందోళన



యడవెల్లిలో రేషన్ దుకాణం ఎదుట ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

**నూతనకల్ :** లబ్ధిదారులకు సకాలంలో బియ్యం పంపిణీ చేయని డీలర్‌ను తొలగించాలని మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు శనివారం రేషన్ దుకాణం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడారు. డీలర్ సకాలంలో బియ్యం పంపిణీ చేయకపోవడంతోపాటు బియ్యం తూకంలో కూడా కోత పెడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత డీలర్ స్థానంలో మరొకరికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మూతబడిన పాఠశాలలను తెరిపించాలి

**ఆత్మకూర్ (ఎస్) :** మండలంలో మూతబడిన పాఠశాలలను తెరిపించాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య కోరారు. శనివారం మండల పరిధిలోని మంగలితండాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని మంగలితండా, జగిణితండా, అస్లాతండా, కిష్టసముద్రంలో నాలుగు ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. ఈ పాఠశాలలను తెరిపించి పేదలకు విద్యను అందుబాటులోకి తేవాలని కోరారు. ఉపాధ్యాయుల నియామకం చేపట్టి అన్ని పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ రేపాక లింగయ్య, చామకూరి నర్సయ్య, వెంకట్, కోటయ్య, నాగరాజు, నాగేందర్, మాధవరెడ్డి, యోగానంద, ఆనంద భాస్కర్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**అర్వపల్లి :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను అర్వపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి ఆధ్వర్యంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, శిగ నసీర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**నాగారం :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిక్కి శ్రీను, కడారి సోమయ్య, చిప్పలపల్లి ఉపేందర్, శివ, యాకస్వామి పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు

**నూతనకల్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిట్టల సైదులు, గాజుల సురేందర్, బంటు సైదులు, లింగమల్లు, మల్సూర్ పాల్గొన్నారు.

## అసంపూర్తి భవనంలోనే వైద్య సేవలు

- మూడేళ్లుగా కొనసాగుతున్న పల్లె దవాఖాన భవన నిర్మాణం
- నిధుల లేమితో నిలిచిన పనులు
- ఇప్పటికైనా నిర్మాణం పూర్తిచేసి ఇబ్బందులు తీర్చాలని ప్రజల వినతి



అసంపూర్తిగా ఉన్న పల్లె దవాఖాన భవన నిర్మాణం

**అర్వపల్లి :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మూడేళ్లుగా కొనసాగుతున్న పనులను నిధుల కొరతతో మధ్యలోనే వదిలేశారు. గత్యంతరం లేక అసంపూర్తి భవనంలోనే వైద్య సిబ్బంది వైద్య సేవలందిస్తున్నారు. దీంతో కనీస వసతులు కొరవడి ఆస్పత్రికి వచ్చే రోగులు నిత్యం అవస్థల పాలవుతున్నారు. ఈ దవాఖాన ద్వారా నాలుగు గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించాల్సి ఉంటుంది. సుమారు 5వేలకు పైగా జనాభాకు ఇక్కడి నుంచే వైద్య సేవలు అందుతున్నాయి.

**నిధుల లేమితో నిలిచిన పనులు..**

తిమ్మాపురంలో పల్లె దవాఖాన భవన నిర్మాణం కోసం డీఎంఎఫ్ నిధులు రూ. 7లక్షలు మంజూరు కాగా పనులు ప్రారంభించారు. అయితే కేవలం భవన నిర్మాణం మాత్రమే జరిగింది. భవనం లోపల ఫ్లోరింగ్, బాత్‌రూంల నిర్మాణం, కరెంట్ తదితర పనులు జరగాల్సి ఉంది. కాగా గ్రామంలోని పల్లె దవాఖానను మొన్నటి వరకు అద్దె భవనంలో నడిపించగా ఇంటి యజమాని ఖాళీ చేయించడంతో తప్పని పరిస్థితిలో గత్యంతరం లేక ఈ అసంపూర్తి భవనం నుంచే వైద్య సేవలందిస్తున్నారు. అయితే ఈ భవనం కొంత కాలంగా పనులు జరగక నిరుపయోగంగా ఉండటంతో చెదలు పట్టి అధ్వానంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించి, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### భవనం చెదలు పట్టింది



మా గ్రామంలో ఆస్పత్రి భవనం పనులు సగంలోనే నిలిచిపోయాయి. కొన్నేళ్లుగా పనులు జరగడం లేదు. ఈ భవనం వాడుకలో లేక చెదలు పట్టి పోయింది. అయితే అసంపూర్తిగా నిర్మించిన భవనంలోనే ఇటీవల మాకు వైద్యసేవలు అందిస్తున్నారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలి.

– తోట రాఘవయ్య, తిమ్మాపురం

### అసౌకర్యాల నడుమ వైద్యసేవలు



పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అయినా తప్పని పరిస్థితుల్లో అసౌకర్యాల నడుమ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. చెదలు, దుమ్ము, మట్టితో భవనం నిండిపోయింది. అలాగే రెండు గదులు మాత్రమే ఉండటంతో డాక్టర్‌కు, సిబ్బందికి ఉండటం కష్టంగా మారింది. ఈ భవనం పనులు పూర్తి చేసి అదనపు గదుల నిర్మాణం చేపట్టాలి.

– బొరోజు స్వరూప, ఆశా కార్యకర్త

## వీధి కుక్కల స్వైర విహారం

- గ్రామాల్లో కుక్కల బెడద
- బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న జనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు



వట్టిఖమ్మంపహాడ్‌లో గుంపులుగా ఉన్న కుక్కలు

**చివ్వెంల :** గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజు రోజుకూ ఎక్కువ అవుతోంది. మండల పరిధిలో ఏ గ్రామంలో చూసినా కుక్కలు గుంపులుగా కనిపిస్తున్నాయి. దీంతో బయటకు వెళ్లాలంటేనే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బైక్‌పై ప్రయాణిస్తున్న వారిని సైతం కుక్కలు వెంటాడుతూ గాయపరుస్తున్నాయి. ఇలా రోజూ ఎక్కడో ఒక చోట వీధి కుక్కల దాడిలో ప్రజలు గాయపడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా కాలి నడకన వెళ్లేవారి పరిస్థితి గురించి చెప్పనక్కర్లేదు. వారిని వెంటాడి భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల మండలంలోని చాలా గ్రామాల్లో కుక్క కాటు బాధితులు పెరిగారు.

**ఫిర్యాదు చేసినా పట్టింపులేదు..**

వీధి కుక్కల స్వైర విహారంపై పలుమార్లు గ్రామ పంచాయతీల్లో, మండల కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో రోజురోజుకూ కుక్కల సంఖ్య పెరుగుతుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కల దాడుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది

గ్రామాల్లో వీధి కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతూ వెంట పడుతున్నాయి. బయటకు వెళ్లాలంటే భయమేస్తుంది. అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. వీధి కుక్కలను పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించాలి.

– చెరుకుపల్లి కిరణ్ కుమార్, వట్టిఖమ్మంపహాడ్

### చిన్న పిల్లలు, వృద్ధులు భయపడుతున్నారు

వీధుల్లో కుక్కల బెడద వల్ల బయటకు వెళ్లడానికి చిన్న పిల్లలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కలు వెంటబడి కరుస్తున్న సంఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలి.

– ఎండీ రఫీ, చివ్వెంల

### మరమ్మతు చేపట్టాలని వినతి

**కోదాడ :** కోదాడ నుంచి వాయిలసింగారం వెళ్లే రహదారికి మరమ్మతులు చేయకపోవడంతో 25 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు వెంటనే పనులు చేపట్టాలని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ గుండా మధుసూదన్ కోరారు. శనివారం కోదాడలోని పంచాయతీరాజ్ డీఈ సతీష్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డుపై గుంతల్లో కంకర పోయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.

### ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి

**అర్వపల్లి :** గత కొన్నేళ్లుగా కొత్త ఆసరా పింఛన్లు మంజూరు కాక దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య చెప్పారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. కొత్త ఆసరా పింఛన్ల కోసం వేలాదిమంది దరఖాస్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఈ పింఛన్ల కోసం నిత్యం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. అలాగే పింఛన్ల పెంపు కూడా ఇంతవరకు అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం పింఛన్ల పెంపును వెంటనే చేపట్టాలని కోరారు. ఆయన వెంట జానపద గాయకుడు చెరుకు శైలేందర్, రింగు బుగ్గయ్య, సరస్వతి పద్మ, రమేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

### తెలంగాణ అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**అర్వపల్లి :** తెలంగాణ అవతరణ దినోత్సవానికి జాజిరెడ్డిగూడెం మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. అర్వపల్లిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను వేడుకలకు శనివారం ముస్తాబు చేశారు. కార్యాలయాల్లో జెండాలను వేలాడదీసి జెండా కర్రలను సిద్ధం చేసి ఉంచారు. కొన్ని కార్యాలయ భవనాలను విద్యుత్ లైట్లతో అలంకరించారు.

### ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

**తుంగతుర్తి :** మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలగాని మల్లయ్య ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా మండల బీజేపీ నాయకులు శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీ, భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ పంపించిన రూ.10,000 ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు, మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, పులుసు వెంకటనారాయణ, తాళ్లపల్లి యాదగిరి, గోపగాని రమేష్‌గౌడ్, ఉప్పలయ్య, గుండగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు పరామర్శ

**పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ప్రముఖ నవల రచయిత బెల్లంకొండ శ్రీరాములు మాతృమూర్తి బెల్లంకొండ సోమమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. దీంతో శనివారం మృతురాలి కుటుంబాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ శ్రీరాములు రచించిన వెన్నెల కుప్పలు అనే కవితా సంపుటిని నాగార్జున్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్:** పెన్‌పహాడ్ మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన పిన్నని ఎల్లయ్య ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో శనివారం మృతుడి కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నని కోటేశ్వరరావు, అడ్డి కేశవులు, దొంగరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక డంపు సీజ్

**నూతనకల్ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ శనివారం సీజ్ చేశారు. మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామ శివారులో ప్రవహిస్తున్న పాలేరు వాగు నుంచి గ్రామానికి చెందిన బాతుక మల్లయ్య, సైరెడ్డి శంభారెడ్డి, బాతుక లింగయ్యలు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి నిల్వ చేసినట్లు ఆయన తెలిపారు. నిల్వ ఉంచిన 54ట్రక్కుల ఇసుకను సీజ్ చేసి సంబంధిత అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు.